
దహెగాం : ఖర్జీలో భారీ ర్యాలీతో ఎమ్మెల్యే కోనప్పకు స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు


పెంచికల్ పేట్: బీఆర్ఎస్‌లో చేరిన యువకులతో ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే కోనేరు కోనప్ప


కౌటాలలో ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ మౌనిశ్, నాయకులు

# మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి


దహెగాం మండలకేంద్రంలో నిర్వహించిన ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి,ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

- మార్చి నుంచి రైతుబంధు 16 వేలు
- కేసీఆర్ పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకం
- దహెగాం ప్రచారంలో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప
- గ్రామాల్లో జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

దహెగాం, నవంబర్17 : మరోసారి ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తానని సిర్పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పేర్కొన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని మార్చి నుంచి రైతుబంధు ఎకరాకు రూ.16 వేలు అందజేస్తుందన్నారు. శుక్రవారం దహెగాం, ఒడ్డుగూడ,చిన్నరాస్పల్లి, గెర్రె, గిరివెల్లి,ఖర్జీ, రాంపూర్,మొట్లగూడ, దిగడ గ్రామపంచాయితీల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రతి గ్రామంలో బ్యాండ్ మేళాలు,డప్పుచప్పుళ్లు, మంగళహారతులు, పూల దండలతో కోనప్పకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనప్ప మాట్లాడుతూ, ప్రభుత్వ సహకారంతో గ్రామాల్లో ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టానన్నారు. అదే విధంగా విద్యా,వైద్యంపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టి సామాన్యులకు అందుబాటులోకి తెచ్చామన్నారు.ప్రజలకు గెలిచిన తర్వాత అమలు చేసే ప్రభుత్వ పథకాలను వివరించారు. ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త ఒక సైనికుడిల్లా గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. నియోజవర్గంలో ప్రతి కుటుంబం తన సొంత కుటుంబంలా భావించి ఎవరికీ ఏమి అవసరమున్న అందుబాటులో ఉండి పనులు చేశానాని ఈ నెల 30 జరుగనున్న ఎన్నికల్లో కారుగుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఎంపీపీ కంబగౌని సులోచన, జడ్పీటీసీ తాళ్లపల్లి శ్రీరామరావు,రైతుబంధు మండల కన్వీనర్,కంబగౌని సంతోశ్‌గౌడ్, వైస్ ఎంపీపీ చౌదరి సురేశ్, సర్పంచ్‌లు, దందెర అమ్మక్క, తుమ్మిడ అమృత, పుప్పాల లక్ష్మి, సందికట్ల రమేశ్, కారు రాజన్న, జిల్లేల్ల వెంకటేశ్, బండకృష్ణ, ఎంపీటీసీలు జెట్టి సోని, గౌరె రాకేశ్, పార్టీ మండలాధ్యక్షుడు ప్రసాద్‌రాజ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**• గడప గడపకూ బీఆర్ఎస్ ప్రచారం**

కాగజ్‌నగర్, నవంబర్ 17: కాగజ్‌నగర్ పట్టణంలోని ఆయా వార్డుల్లో శుక్రవారం బీఆర్ఎస్ సిర్పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే కోనప్ప సతీమణి కోనేరు రమాదేవి గడప గడపకూ ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలు అందజేసి, ప్రభు త్వం చేసిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరిస్తూ పచారం చేశారు. కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్, వైస్ చైర్మన్ గిరిశ్ కుమార్, ఆలయ కమిటీ చైర్మన్ రాజేశ్వర్, నాయకులు పాల్గొన్నారు.

**• బీఆర్ఎస్‌లో చేరిన ఎల్కపల్లి యువకులు**

పెంచికల్ పేట్,నవంబర్ 17 : మండలంలోని ఎల్కపల్లి గ్రామ బీఎస్పీకి చెందిన 20 మంది యువకులు బీఆర్ఎస్ నాయకుడు సముద్రాల రాజన్న ఆధ్వర్యంలో శుక్రవారం సిర్పూర్ ఎమ్మెల్యే కోనప్ప సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కోనప్ప మాట్లాడుతూ, నూతనంగా పార్టీలోకి చేరిన వారికి భవిష్యత్తు ఉంటుందన్నారు. నూతన మండలమైప పెంచికల్‌పేట్‌ను మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. పార్టీలో చేరిన యువకులు మాట్లాడుతూ, ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పై ఉన్న అభిమానం, ముఖ్యమంత్రి చేసిన అభివృద్ధిని చూసి పార్టీలో చేరామన్నారు. ఈ కార్యక్రమం లో పార్టీలో చేరిన యువకులు చక్రపాణి, బక్కయ్య, శైలేశ్, బానేశ్,దిలీప్, సత్యనారాయణ పాల్గొన్నారు.

**• వారసంతలో జోరుగా బీఆర్ఎస్ ప్రచారం**

పెంచికల్‌పేట్, నవంబర్ 17 : మండల కేంద్రంలో శుక్రవారం వారసంత కావడంతో బీఆర్ఎస్ స్థానిక నాయకులు, కాగజ్‌నగర్ నాయకులు సంజయ్ సింగ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాన చౌరస్తాలో బతుకమ్మ ఆడుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అత్యధిక సంఖ్యలో ఆయా గ్రామాల మహిళలు పాల్గొని బతుకమ్మ, కోలాటం, డప్పుల దరువు, కళాజాతా ప్రదర్శనను నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు నాయకులు పాల్గొన్నారు.

**• కౌటాల మండలంలో**

కౌటాల, నవంబర్ 17: మండల కేంద్రంలో శుక్రవారం సర్పంచ్ వొజ్జల మౌనిష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రచారం ముమ్మరం చేశారు. మండల కేంద్రంలోని అన్ని వాడల్లో ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ విడుదల చేసిన మ్యానిఫెస్టో, ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఎమ్మెల్యే కోనేరు కోనప్ప చేసిన సేవా కార్యక్రమాలు, అభివృద్ధి పనుల గురించి వివరించారు. సర్పంచ్ మౌనిశ్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే కోనేరు కోనప్పను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆయన వెంట మండల కోఆప్షన్ సభ్యుడు అజ్మత్ అలీ, ఉపసర్పంచ్ పసునూరి తిరుపతి, బీఆర్ఎస్ నాయకులు బాపు, గట్టయ్య, గోపా ల్, ప్రకాశ్, రవి, ముత్తయ్య, నీలయ్య, శేఖర్‌గౌడ్ ఉన్నారు.

**• బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం**

చింతలమానేపల్లి, నవంబర్ 17 : మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా లబండాహెట్టి, బాబాపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ సిర్పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కోనేరు కోనప్ప తనయుడు కోనేరు వంశీ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను గ్రామస్తులకు వివరించారు. బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి కోనేరు కోనప్పను గెలిపించాలని ఓటర్లను కోరారు. కేతినితో పాటు ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ డుబ్బుల నానయ్య, ఎంపీటీసీ ధనరాజ్, డాగే సురేశ్, శ్యామ్‌లాల్, రాములు, విఘ్నేశ్, చౌదరి నారాయణ, గణేశ్, బొంద్యాలు, డోకే నారాయణ, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ఒడ్డుగూడలో ఎమ్మెల్యే కోనప్పకు స్వాగతం పలుకుతున్న మహిళలు


చింతలమానేపల్లి: లంబాడిహెట్టిలో ప్రచారం చేస్తున్న కోనేరు వంశీ


పెంచికల్ పేట్ వారసంతలో ప్రచారంలో భాగంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


కాగజ్‌నగర్ పట్టణంలో ప్రచారంలో కార్యకర్తలు, నాయకులతో కలిసి నినాదాలు చేస్తున్న ఎమ్మెల్యే కోనప్ప సతీమణి కోనేరు రమాదేవి

## నేడు సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు ప్రారంభం

జైనూర్, నవంబర్ 17: మండలంలోని స్థానిక సర్రాన్ జీన్నింగ్ మిల్లులో శనివారం నుంచి సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు ప్రారంభిస్తామని వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి ఇర్ఫాన్ హైమద్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు పండించిన పత్తిని ప్రభుత్వ కనీస మద్దతు ధర క్వింటాల్‌కు రూ.7020 లు ఉంటుందని ఆయన తెలిపారు. రైతులు తమ పత్తిని తేమశాతం 8% నుంచి 12% లోపల ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాహనం కాంట చేసేటప్పుడు రైతు తప్పకుండా రావాలని, రైతుల యొక్క వేలిముద్ర, రైతు యొక్క మొబైల్ ఓటిపి ద్వారా ధ్రువీకరించి న తర్వాతనే పత్తి కొనుగోలు చేస్తామని తెలిపారు. రైతులు ఈ నిబంధనలు తప్పకుండా పాటించాలని, అలాగే రైతులు తమ వెంట పట్టా పాస్‌బుక్, ఆధార్‌కార్డు, బ్యాంకు అకౌంట్ జిరాక్స్ తీసుకు రావాలని ఆయన సూచించారు.

## ఉరేసుకొని ఒకరి ఆత్మహత్య

రెబ్బెన, నవంబర్ 17: మండల కేంద్రంలోని ఎన్‌టీఆర్ కాలనీకి చెందిన మిట్ట రామయ్య (45) ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు రెబ్బెన ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు. ఎస్ఐ తెలిపి ప్రకారం.. ఎన్‌టీఆర్ కాలనీలో నివాసం ఉంటు న్న మిట్ట రామయ్య లారీ డ్రైవర్‌గా పని చేస్తూ తల్లి, భార్య, పిల్లలతో జీవనం కొనసాగిస్తున్నాడు. మద్యం సేవించే అలవాటు ఉన్న రామయ్య నిత్యం ఇంట్లో గొడవ చేస్తుండేవాడు. గురువారం కూడా రామయ్య తాగి ఇంట్లో గొడవ చేయగా భార్య శారద ఇంటి నుంచి వెళ్లి పోయింది. దీంతో తాగిన మైకంలో ఇంట్లో ఊరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ తెలిపారు. భార్య శారద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## కిరాణాల్లో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీ

కాగజ్‌నగర్, నవంబర్ 17: కాగజ్‌నగర్ పట్టణంలోని పలు కిరాణ షాపుల్లో ఫుడ్ సేఫ్టీ అధికారి ప్రత్యూష శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన మార్కెట్ ప్రాంతంలోని కిరాణ షాపుల్లోని నిత్యావసర సరుకులు పరిశీలించారు. అనుమానిత నిత్యావసర సరుకులను పరీక్షల నిమిత్తం సేకరించి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు ఉన్నారు.